# విపశ్యన మాసపత్రిక

VOLUME : 1 NO - 12 1 MARCH, 2007

(సాధకుల ప్రేరణ కొరకు ఉద్దేశించబడిన తెలుగుమాస పత్రిక)

విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రం, ధమ్మఖేత్, వనస్థలిపురం, హైదరాబాదు - 70


## "ధర్మవాణి"

*ఖన్తీ చ సోవచస్సతా*
*సమణానఞ్చ దస్సనం*
*కాలేన ధమ్మసాకచ్ఛా*
*ఏతం మఙ్గల ముత్తమం*
*- మఙ్గలసుత్తం*

క్షమాశీలము కలిగిఉండటం, విధేయత కలిగిఉండటం, శ్రమణులను (సాధు - సన్యాసులను) దర్శించటం, ఉచిత సమయాలలో ధార్మిక చర్చ జరపటం ఇదే ఉత్తమము, మంగళము.

## గృహస్థ ధర్మం

*(పూజ్యగురూజీ వ్రాసిన "మంగళ్ జగే గృహీ జీవన్‌మే" హిందీ పుస్తకమునకు తెలుగు అనువాదం*
*"మంగళమయ గృహస్థ జీవితం" నుండి)*

### (బుద్ధవాణి - ధార్మిక సుత్తం)

*గహట్ఠవత్తం పన వో వదామి, యథాకరో సావకో సాధు హోతి ।*
*న హేసో లబ్భా సపరిగ్గహేన, ఫస్సేతుం యో కేవలో భిక్ఖుధమ్మో ॥*

- ఏ గృహస్థుడూ భిక్షుధర్మాన్ని సంపూర్ణంగా పాటించలేడు. అయినప్పటికీ నేను మీకు గృహస్థ ధర్మాన్ని బోధిస్తాను. దీన్ని పాటించినటువంటి శ్రావక గృహస్థుడు సజ్జనునిగా మారి సత్పురుషుడవుతాడు.

*పాణం న హనే న చ ఘాతయేయ్య, న చానుజఞ్ఞా హనతం పరేసం ।*
*సబ్బేసు భూతేసు నిధాయ దణ్డం, యే థావరా యే చ తసా సన్తిలోకే ॥*

- స్వయంగా ఏ ప్రాణిహత్యా చేయకూడదు, ఇతరులతో చేయించకూడదు, మరెవరికీ హత్య చేయుటకు అనుమతించకూడదు. ప్రపంచంలోని సర్వచరాచరప్రాణుల పట్ల హింసను త్యజించాలి.

*తతో అదిన్నం పరివజ్జయేయ్య, కిఞ్చి క్వచి సావకో బుజ్ఝమానో ।*
*న హారయే హరతం నాను జఞ్ఞా, సబ్బం అదిన్నం పరివజ్జయేయ్య ॥*

- వివేకవంతుడయిన శ్రావకుడు తనకు ఇవ్వబడనటువంటి ఏ వస్తువునూ గ్రహించడు, దొంగిలించడు. ఇతరులకెవరికీ దొంగిలించుటకు అనుమతించడు. అన్ని రకముల చోర ప్రవృత్తులను త్యజించుతాడు.

*అబ్రహ్మచరియం పరివజ్జయేయ్య, అఙ్గారకాసుం జలితంవ విఞ్ఞూ ।*
*అసమ్భుణన్తో పన బ్రహ్మచరియం, పరస్స దారం న అతిక్కమేయ్య ॥*

- వివేక వంతుడయిన వ్యక్తి, బ్రహ్మచర్యం లేకుండా ఉండటాన్ని భగభగమండే నిప్పులతో నిండిన కుండలా వదిలివేయాలి. ఒకవేళ బ్రహ్మచర్యపాలన అసంభవమయినట్లయితే కనీసం పర స్త్రీ సంబంధాన్ని పెట్టుకోగూడదు.

*సభగ్గతో వా పరిసగ్గతో వా, ఏకస్స వేకో న ముసా భణేయ్య ।*
*న భాణయే భణతం నానుజఞ్ఞా, సబ్బం అభూతం పరివజ్జయేయ్య ॥*

- సభలోగానీ పరిషత్తులోగానీ మరొకరిపై అబద్ధం చెప్పకూడదు. చెప్పించకూడదు. మరియు చెప్పడానికి అనుమతించగూడదు. అన్నిరకాల వ్యర్థ భాషణలను సర్వత్ర వర్జించాలి.

*మజ్జం చ పానం న సమాచరేయ్య, ధమ్మం ఇమం రోచయే యో గహట్ఠో ।*
*న పాయయే పివతం నానుజఞ్ఞా, ఉమ్మాదనన్తం ఇతి నం విదిత్వా ॥*

- సద్ధర్మకాంక్షగల గృహస్థుడు మదిర ఉన్మాదాన్ని కలిగిస్తుందని తెలిసికొని, దానిని తను త్రాగగూడదు. త్రాగించ రాదు మరియు త్రాగుటకు అనుమతించ రాదు.

*మదా హి పాపాని కరోన్తి బాలా, కారేన్తి చఞ్ఞేపి జనే పమత్తే ।*
*ఏతం అపుఞ్ఞాయతనం వివజ్జయే ఉమ్మాదనం మోహనం బాలకన్తం ॥*

- మూఢులు మదంతో పాపాలు చేస్తారు. మరికొందరు మదమత్తులచే చేయిస్తారు. ఈ పాపపు స్థలాన్ని వదలిపెట్టు. ఉన్మాదకరమైన, మోహజనితమైన, దుర్మార్గులకు, మూర్ఖులకు ప్రియమైన ఈ పాపకూపాన్ని వదిలివెయ్యి.

*పాణం న హనే న చాదిన్నమాదియే, ముసా న భాసే న చ మజ్జపో సియా ।*
*అబ్రహ్మచరియా విరమేయ్య మేథునా, రత్తిం న భుఞ్జేయ్య వికాలభోజన ॥*

- ప్రాణ హత్య చేయకుండుట, దొంగతనము చేయకుండుట, అబద్ధము చెప్పకుండుట మరియు మదిర సేవించకుండుట, మైథునమునందు విరక్తి గలిగిఉండుట మరియు రాత్రి పూట వికాల భోజనము చేయకుండుట.

*మాలం న ధారే న చ గన్ధమాచరే, మఞ్చేంచే ఛమాయం వ సయేథ సన్థతే ।*
*ఏతం హి అట్ఠఙ్గిక మాహుపోసథం, బుద్ధేన దుక్ఖన్తగునా పకాసితం ॥*

- మాలలు ధరించకుండుట మరియు సుగంధములు పులుము కొనకుండుట, అరుగు మీద, నేలమీద లేక కంబళ్ళపై నిద్రించుట. దీనినే అష్టాంగిక ఉపోసథం, లేక అష్ట శీలాలంటారు. దుఃఖపారంగత బుద్ధులు దీనిని కనుగొన్నారు.

*తతో చ పక్ఖస్సువవస్సుపోసథం, చాతుద్దసిం పఞ్చసిం చ అట్ఠమిం ।*
*పాటిహారియపక్ఖం చ పసన్నమానసో, అట్ఠఙ్గుపేతం సుసమత్తరూపం॥*

- ప్రతి పక్షంలో, చతుర్దశి, పౌర్ణమి, అష్టమి మరియు ఇతర పర్వదినములలో, పరిశుద్ధ చిత్తముతో ఈ అష్ట - ఉపోసథ శీల ధర్మమును చక్కగా పాటించాలి.

*తతో చ పాతో ఉపవుత్థుపోసథో, అన్నేన పానేన చ భిక్ఖుసంఘం ।*
*పసన్నచిత్తో అనుమోదమానో, యథారహం సంవిభాజేథ విఞ్ఞూ ॥*

- వివేకవంతుడు ఉపోసథ వ్రత ధారణ చేసి ప్రాతఃకాలాన ముదితపూర్ణ మనస్సుతో శ్రద్ధాపూర్వకంగా భిక్షుసంఘానికి, సత్పురుషులు మరియు అన్య ప్రియ జనులకు యథాశక్తి దానం చేయవలెను.

*ధమ్మేన మాతాపితరో భరేయ్య, పయోజయే ధమ్మికం సో వణిజ్జం ।*
*ఏతం గిహీ వత్తయం అప్పమత్తో, సయంపభే నామ వుపేతి దేవేతి ॥*

- మిమ్ములను మీరు ఏదైనా ధర్మపరమైన వృత్తియందు నియమించుకొనవలెను మరియు ధర్మాన్ని అనుసరించి తల్లితండ్రుల పోషణ చేయవలెను. ఏ గృహస్థుడయితే ఇలా అప్రమత్తుడై సదాచార జీవనంగడుపుతాడో, అతడు స్వయం ప్రకాశ దేవతల జన్మను పొందుతాడు.

సుత్తనిపాత 395-406, ధమ్మిక సుత్తము

### శీలధర్మం

శీలధర్మమును పాటించడం-సామాజిక వ్యవస్థను పాటించడమే ! మన సామాజిక వ్యవస్థంతా ఏదో ఒక విశేష సంప్రదాయ వ్యవస్థకు సంబంధించింది కాదు. శీలధర్మంపై ఏ ఒక్క విశేష సాంప్రదాయానికో ఏకాధిపత్యం లేదు. శీల సదాచార పాలనం అన్ని సాంప్రదాయాల వాళ్ళకూ మాననీయమే. మానవుడు ఒక సామాజిక ప్రాణి. సమాజం యొక్క మంచి వ్యవస్థను కాపాడడంలో తన వ్యక్తిగత సంక్షేమం నిహితమై ఉంది. సమాజ సుఖ శాంతులు కాపాడటంలో తన సుఖ శాంతి నిహితమై ఉంది.

ఎప్పుడైతే ఎవరైనా హత్య చేస్తారో, ఇతరుల వస్తువును దొంగిలిస్తారో, వ్యభిచరిస్తారో, అబద్ధాలాడతారో, మదిర ప్రమత్తులవుతారో అప్పుడు సామాజిక వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తారు. సమాజ సుఖశాంతిని భంగం చేస్తారు. దీనికి వ్యతిరేకంగా ఎప్పుడయితే అతను ఈ పంచశీలాలను పాటిస్తాడో, అప్పుడు సామాజిక వ్యవస్థను సుస్థిరపరచడంలో సహాయకుడవుతాడు. సమాజంలో సుఖశాంతులు నెలకొనడానికి చేయూత నిచ్చిన వాడవుతాడు. కానీ ఇలా చేయడంవల్ల అతనెవరిపట్ల కూడా జాలి చూపడం లేదు. దాని వల్ల తానుకూడా లాభం పొందుతాడు. ఇదే శీలధర్మం; సామాజికధర్మం; సర్వధర్మం.

పంచశీలాలను సరిగ్గా పాటించడానికి మనసును తన వశంలో ఉంచుకొనడం, వికారరహితముగా ఉంచుకొనడం చాలా అవసరం. అప్పుడే ధ్యానసాధన కొనసాగుతుంది. అభ్యాసం ద్వారా మనస్సు నిశ్చలమౌతుంది. విరజ విమల మౌతుంది. సద్గుణ సంపన్నమౌతుంది. ధ్యానసాధన ద్వారా శీలపాలన సులభమౌతుంది. శీలపాలన ద్వారా ధ్యానసాధన సులభమౌతుంది. రెండూ ఒకదానిపై మరొకటి ఆధారపడివున్నాయి. సాధనాభావనా పుష్టికై ఎప్పుడైతే మనం అన్ని పనులూ మానుకుని గంభీరతా పూర్వకంగా నిరంతరాభ్యాసం చెయ్యాలని నిర్ణయించుకుంటామో, అప్పుడు ఏదో ఒక సాధనా శిబిరంలోచేరాలి. చాలా రోజులు కొనసాగే శిబిరంలో ప్రతి సారీ చేరడానికి వీలు కానపుడు వారంలో ఒకసారిగాని, పక్షంలోనో, మాసంలోనో ఒకసారి గానీ ఒక ఏకాంత ప్రదేశంలో ధ్యాన సాధనయొక్క నిరంతరాభ్యాసం చేయడం అవసరం. ఇలాంటి సమయాలలో పంచశీల పాలన ఎలాగూ జరుగుతుంది. దానికి తోడు గృహస్థుడు మరోమూడు శీలాలను పాటించాలి. వికాల భోజనం అనగా మధ్యాహ్నపు తదుపరి ఏమీ భుజించగూడదు; శృంగార సాధనాలకు, ఆమోద ప్రమోదాలకు దూరంగా ఉండాలి. విలాసవంతమైన శయ్యపై పరుండగూడదు. ఇలా ఆచరించడంవల్ల ధ్యానసాధనకు చక్కని సహాయం లభిస్తుంది.

పైన పేర్కొనబడిన పంచశీలాలవలెనే ఈ మూడు శీలాలు గూడా సార్వజనీనమైనవే. సామాజిక వ్యవస్థతో వీటికి నేరుగా సంబంధం లేకపోయినా, ప్రతివ్యక్తిని సంస్కరించడంలో ఇవి చేయూత నిస్తాయి. వీటివల్ల మనస్సుకు సంయమం ప్రాప్తిస్తుంది. సాధకుని సద్గుణాలు అభివృద్ధి చెందుతాయి. త్యాగబుద్ధి పెరుగుతుంది. అన్నింటికంటే గొప్ప విషయమేమంటే వీటిసహాయంతో ధ్యానసాధన లోలోతుల్లోకి పోవడం సాధ్యపడి, సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. వ్యక్తి అభివృద్ధికి, సమాజ అభివృద్ధికి దారి తీస్తుంది. ప్రతివ్యక్తిలోనూ ఈ సంస్కరణ జరిగి, సమాజం సంపూర్ణంగా సంస్కరింపబడుతుంది. సాధకులారా ! ఈ శీలపాలనవల్ల ప్రత్యక్షంగా మన జీవితం సంస్కరింపబడుతుంది. లోకం సంస్కరింపబడుతుంది. ఈ లోకమే బాగుపడకపోతే ఇక పరలోకమెక్కడ బాగుపడుతుంది? శీలపాలనవల్ల ఈ లోకం సరిదిద్దబడితే, పరలోకం గూడా సరిదిద్దబడుతుందని ఆశించవచ్చు.

ఏ శీలపాలనవల్ల వ్యక్తి, సమాజమూ రెండూ సంస్కరింపబడుతాయో, లోక పరలోకాలు రెండూ సంస్కరింపబడుతాయో, వాటిని పాటించడంలో వెయ్యి అడ్డంకులొచ్చినాసరే ఎదుర్కోవలసిందే. ఎప్పటివరకు శీలములనన్నింటినీ సంపూర్ణంగా పాటించే శక్తిరాదో, అప్పటివరకు శక్తిమేరకు శీలాలను పాటిస్తూ , ఎక్కువ శీలాలను పాటించే ప్రయత్నం మనస్ఫూర్తిగాచేస్తూ, మెల్ల మెల్లగా ధర్మంయొక్క బాటలో ముందుకు సాగిపోవాలనే కృతనిశ్చయంతో ఉండాలి. దీనిలోనే మనందరి శ్రేయస్సు దాగిఉంది.

## సుఖమయ గృహస్థుడు

సన్యాసియొక్క జీవితం ధన్యమయినది, పూజ్యమయినది, ప్రణమ్యమయినది. విరక్తితో కూడిన సన్యాసి జీవితంతో జీవన్ముక్తులమవడం సులభం. కాని సమాజంలో చాలా తక్కువమంది మాత్రమే శుద్ధమైన సన్యాస జీవనాన్ని జీవించడానికి నిజంగా ప్రయత్నిస్తారు. చాలామంది గృహస్థ జీవితమే గడుపుతారు. మలినమైన గృహస్థ జీవితం సులభమే. కాని నిర్మలంగాజీవించడం చాలా కష్టం. వాస్తవానికి నిర్మలమైన గృహస్థ జీవనమే సుఖమయమైనది.

అసలు సమస్య ఏమంటే అనేక ఇంద్రియ రసభోగాలను అనుభవిస్తూ, పారివారిక, సామాజిక మరియు రాజకీయ జంజాటంలోపడివుండే సామాన్యగృహస్థుడు నిర్మలమయిన, స్వచ్ఛమైన సుఖజీవనము ఎలా జీవించగలుగుతాడు ? గృహత్యాగి కానివాడు లోక విముఖుడు కాలేదు. లోక అభిముఖుడైనప్పుడు ఈ లోకాన్ని అతడు ఎలా సంస్కరించుకోగలుగుతాడు? పరలోకాన్ని ఎలా సంస్కరించుకోలుగుతాడు? దుఃఖ విముక్తుడెలాకాగలుగుతాడు? మానవ జీవితాన్నెలా సార్థక పరుచుకోగలుగుతాడు ? ఎలా సఫలం చేసుకోగలుగుతాడు? ఎలాంటి పురుషార్థంవల్ల గృహస్థుడైవుండి కూడా జీవన సాఫల్యం పొందగలుగుతాడు ?

ఇలాంటి ప్రశ్నలు భగవానుని జీవిత కాలంలో అనేక సద్గృహస్థుల మనసులందు తలెత్తుతుండేవి. తత్సంబంధిత సమాధాన నిమిత్తం, మార్గదర్శనార్థం ప్రజలు ఆయనను దర్శించేవారు. ఇలాంటి పరిస్థితుల్లో భగవానుడిచ్చిన ఉపదేశాలు సమస్త గృహస్థులకు కల్యాణకారులే. 2500 సం॥ తరువాత ఈనాటికీ అవి తాజాగా, సజీవంగా సార్థకత కలిగి ఉన్నాయి. అందువల్లే అవి శాశ్వతము, సార్వకాలికం. అవి ఎల్లప్పుడూ సందర్భోచితాలే. శుద్ధధర్మంలో ఈ ఉపదేశాలు గృహస్థులకు కల్యాణకారకమైనవి, గృహస్థుడు ఏ జాతి వాడైనా, ఏ కుల, గోత్ర, వర్ణ, సాంప్రదాయ, రంగు, రూపము వాడైనా, ఈ ఉపదేశాలు సార్వజనీనాలు, సర్వహిత కారులు, అత్యంత వ్యావహారికాలూ అయినవి. గృహస్థులందరూ అభ్యసించ యోగ్యమైనవి.

**ఇహలోక సుఖ హితార్థ సాధనలు : నాలుగు సద్గుణాలు**

ఒకప్పుడు భగవానుడు కోలియ ప్రదేశమున విహరించుచుండెను. ఆ సమయమున కోలియ పుత్ర దీర్ఘజానుడను గృహస్థుడు భగవానుని చూడవచ్చెను. ఆయనకు నమస్కరించి ఒక వైపు కూర్చొని ఇలా ప్రశ్నించాడు. “భంతే – భగవాన్ ! మేము గృహస్థులం, కామ భోగులం, అనేక గృహస్థ కుటుంబ బాధ్యతల్లో తలమునకలై ఉన్నాము. కృపతో మాకు దారేదో సెలవివ్వండి. దేన్ని అనుసరిస్తే మేము గృహస్థులమై ఉండిగూడా ఇహ పరలోకాలను సంస్కరించుకోగలమో, ఆ మార్గమేమిటో మాకు తెలుపండి –”

వ్యావహారిక కౌశలమున నిపుణుడైన భగవానుడు గృహస్థునకు ఇహలోక హిత సుఖ సాధన నిమిత్తము నాలుగు సద్గుణాలుగలిగి ఉండడం అవసరమని తెలియజేశాడు.

**మొదటి సద్గుణము – పరాక్రమ పురుషార్థం:**

ఎవరైతే ఒక కళ, శిల్పకళ, ఉద్యోగం, వ్యాపారం, దర్బారులో కొలువు, లేక రోజు కూలి చేసి జీవిస్తుంటారో వారు, వారి పనుల్లో దక్షులవడం అవసరం. తమపనులలో దక్షుడవడానికి ఆ పనియొక్క లోతు పాతులు అధ్యయనంచేయడం, మననం చేయడం, విశ్లేషించడం అనివార్యం. అత్యవసరం. దాని యొక్క మెళుకువలను అర్థం చేసుకుని ఓపికతో, జాగ్రత్తగా, ఉత్సాహంగా ఉంటూ దానిలో వ్యావహారిక నిపుణత సంపాదించి, ఆ పనిలో సంపూర్ణంగా సఫలులు కావాలి. డబ్బు సంపాదించాలి. ఇదే లోకీయ సుఖానికి పరాక్రమ పురుషార్థం.

సద్గృహస్థునకు నిజంగానే చాలా బాధ్యతలుంటాయి. అతను స్వావలంబుడై స్వాభిమాన పూర్వకంగా తనను తాను పోషించు కోవాలి. తనపై ఆధారపడిన వృద్ధ తల్లి దండ్రుల సేవ చేయాల్సి ఉంటుంది. భార్యాబిడ్డల పాలన, పోషణ చూడాల్సి ఉంటుంది. అసమర్థులయిన తన జాతి బంధువులకు యథాశక్తి సహాయం చేస్తూ వారు స్వావలంబులుకాగల సత్కార్యాలను చెయ్యాల్సి ఉంటుంది. గృహత్యాగులైన శ్రమణ బ్రాహ్మణుల భరణ–పోషణార్థం తన శక్తి కొలది దాన మివ్వాల్సివుంటుంది. సమాజంలోని ఇతర అభాగ్యులకు యథాశక్తి సహాయం చేయాల్సి ఉంటుంది. వాటన్నింటికీ తన పురుషార్థంతో, శారీరక మానసిక శ్రమతో ధర్మమార్గాన న్యాయ పూర్వకంగా ధనం సంపాదించాల్సి ఉంటుంది.

**సద్గృహస్థుని రెండవ సద్గుణము:**

పై విధంగా తనశ్రమతో ధర్మమార్గాన సంపాదించిన ధనాన్ని జాగ్రత్తగా రక్షించడం సద్గృహస్థుని రెండవ సద్గుణం. తెలివి తక్కువగా అజాగ్రత్త వల్ల పోగొట్టుకోకుండా ఉండాలి. దేశనియమాల సంపూర్ణఅవగాహనతో నియమాను కూలముగా సంపదను రక్షించుకోవాలి. నిరంకుశ శాసకుడు నియమాలకు విరుద్ధంగా ధనాన్ని కాజేయకుండా, తన అజాగ్రత్త, తెలివి తక్కువవల్ల తన ధనాన్ని దొంగలు దోచుకోకుండా, అగ్నికి ఆహుతి కాకుండా, వరదలో కొట్టుకు పోకుండా మరియు ఏ మోసగాడూ తన ఆస్తిపై అధికారియై కూర్చోకుండా పై ఐదువిధాలుగా అతని సంపదను సావధానంగా పరిరక్షించుకోవడం ఇది ‘గృహస్థునికి’ ఉండవలసిన రెండవ సద్గుణం.

**మూడవ సద్గుణము - ధన సంపత్తుల సద్వినియోగం :**

దీనియందుగూడా అంతే వ్యావహారిక కుశలత అవసరం. వివేకవంతుడైన గృహస్థుడు తన జమాఖర్చులెక్కలు జాగ్రత్తగా చూసుకోవాలి. జమాఖర్చుల వ్యవహారంలో సంతులిత సామర్థ్యాన్ని కోల్పోకుండా తన జీవనశైలిని తదనుగుణంగా నడుపుకోవాలి. తనకు తెలియకుండా జమకంటే ఖర్చు ఎక్కువయి దారిద్ర్యానికి దారితీయకుండా తగు జాగ్రత్త తీసుకోవాలి. అలా కాకుండా తన సంపాదనతో వస్తువులనే సమకూర్చుకుంటూ, సంగ్రహిస్తూ, పరిగ్రహిస్తూ పోయి వాటి ఉపయోగం తనకూ ఇతరులకూ లేకుండా చేయకూడదు. నికృష్టమైన పిసినారితనంతో జీవితం వ్యర్థం చేసుకోకూడదు. సంపాదించిన ధనాన్ని వివేకంతో సదుపయోగపరచాలి. సంపాదన స్థాయికి తగిన ఖర్చు ఉండేట్లు చూసుకోవాలి. అటు ఎక్కువ కాగూడదు. ఇటు తక్కువ కాగూడదు.

**నాల్గవ సద్గుణము - సత్సాంగత్యము :**

దుస్సాంగత్యం వల్ల చెడు అంటుకునే ప్రమాదం ఉంది. దానివల్ల సంపదలు హరించుకు పోయి చరిత్రహీనులుగా మిగులిపోతాం. అదే ఒక సత్పురుషుని సాంగత్యం వల్ల శీలపాలనకు, ధర్మధారణకు, సాత్వికజీవనం జీవించుటకు, ప్రజ్ఞాపాటవాలను పెంపొందించు కొనుటకు ప్రేరణలభిస్తూ ఉంటుంది. మార్గదర్శనం లభిస్తూ ఉంటుంది. కాబట్టి సత్పురుషసాంగత్యం సంపాదించడం సద్గృహస్థుని నాల్గవ సద్గుణం.

ఎప్పుడయితే గృహస్థుడు దుస్సాంగత్యంలో పడతాడో అప్పుడు వ్యభిచారం, వేశ్యాగమనం, మదిర-మత్తులు, జూదం లాంటి వ్యసనాలు అంటించుకుంటాడు. దానివల్ల రాబడికంటే ఖర్చు పెరిగిపోయే దారులు తెరుచుకొని తను సంపాదించిన సంపదనంతా పోగొట్టుకుని దౌర్భాగ్యునిగా మారి దుఃఖితుడవుతాడు. అందువల్ల ఎవరైతే దుష్టులకు దూరంగావుంటూ, సత్పురుషుని సాంగత్యం సంపాదిస్తారో, వారు దుర్వ్యసనాలకు దూరంగా ఉంటారు. తన ఆదాయానికి అనుకూలంగా ఖర్చు పెట్టాలన్న నిశ్చయాన్ని, నిర్ణయాన్ని నిలబెట్టుకుని అధిక వ్యయంనుండి తన ధనాన్ని కాపాడుకుంటాడు. ఇలా కాపాడిన ధనంతో గృహస్థబాధ్యతలను నిర్వహిస్తాడు. గృహస్థుని ఈ నాలుగు సద్గుణాలూ అతని లౌకిక హితానికి - సుఖాలకు సాధనలుఅవుతాయి. పూర్వ కాలంలో అయినాయి, ఇప్పుడూ అవుతున్నాయి, రాబోవు కాలంలోనూ అవుతాయి.

ఇహలోక హితసుఖార్థమై నాలుగు సద్గుణాలను ఉపదేశించిన భగవానుడు పరలోక హితానికి, సుఖానికి గూడా నాలుగు ఉత్తమ ధర్మాలను ఉపదేశించారు. అవి గృహస్థులందరికీ అన్ని సమయాలలో ధారణయోగ్యమైనవి. అందరికీ సమానంగా కల్యాణకారిణులుగూడాను.

**పరలోక హిత - సుఖ సాధనలు : నాలుగు ధర్మ సంపదలు :**

ఇహలోకహిత - సుఖార్థము అవసరమైన నాలుగు సద్గుణాలను ఉపదేశించిన భగవానుడు కోలియ పుత్ర దీర్ఘజానునకు పరలోక హిత సుఖార్థమైగూడా నాలుగు ధర్మ సంపదలను ఉపదేశించారు. అవి గృహస్థులందరికీ సమానంగా ధారణయోగ్యమైనది, కల్యాణకరమైనవి.

సద్గృహస్థుడు ఈ ధర్మసంపదలను సమకూర్చుకుని, వాటి ఆధారంగా పారలౌకిక హిత - సుఖార్థమై సాధన చేస్తూ, ధారణ చేస్తూ పోయినపుడు ఈ సంపదలు ఇహలోక హిత - సుఖానికి గూడా సహాయపడడం గమనిస్తాడు. ఈ నాలుగింటిలో మొదటి ధర్మసంపద-శ్రద్ధ: శ్రద్ధ ధర్మానికి పునాది లాంటిది. శ్రద్ధ లేనిదే ధర్మమనే మంగళ భవనం నిలవజాలదు. శ్రద్ధలేని ధర్మం కుంటిదే అవుతుంది. శ్రద్ధలేనిదే ఎవరు గూడా ధర్మమార్గంలో ఒక్క అడుగు గూడా ముందుకు వెయ్యలేరు. కానీ శ్రద్ధ పరిశుద్ధం, వివేకమనే చక్షువులుగలదైతేనే కల్యాణకారి అవుతుంది. అంధశ్రద్ధ హాని చేస్తుంది. ఒకవేళ భగవానుడు గౌతమ బుద్ధునిపట్ల శ్రద్ధ కలిగితే, ఆయన 'బోధి'ని చూసి, ఆయన బోధనలచే ప్రేరణ చెందినపుడు మాత్రమే నిజంగా ధర్మం మీకు కల్యాణకారి అవుతుంది. ఇదేవిధంగా సద్ధర్మంపై శ్రద్ధ జనించినపుడు ధర్మగుణాలు గుర్తుకువచ్చి వానిని ధారణ చేయవలెనను ప్రేరణ జాగృతమవ్వాలి. సత్పురుషుల సమూహంపై శ్రద్ధ జనించినచో, ఆర్యసత్పురుషుల సద్గుణాలు మన చైతన్యాన్ని ప్రేరేపించాలి. ఇలాంటి వివేకపూరితమైన శ్రద్ధయే సద్గృహస్థుని అమూల్య ధర్మసంపద.

**సద్గృహస్థుని రెండవ ధర్మసంపద- శీలం :**

సద్గృహస్థుడు ప్రయత్నపూర్వకంగా హింస- హత్యల పట్ల విముఖుడై ఉండాలి. ఇవ్వబడనటువంటి పరులధనం దొంగిలించడంపైన, లాక్కోవడంపైన, పట్టి ఉంచడంపైన, హరించడంపైన, స్వాధీనం చేసుకోవడముపైన విముఖుడై ఉండాలి. వ్యభిచారం పట్ల విరక్తి కలిగి ఉండాలి. వ్యర్థ ప్రేలాపనలపట్ల విరక్తుడై ఉండాలి. ఈ పంచశీలాలు సద్గృహస్థుని అమూల్య ధర్మ సంపదలు.

**సద్గృహస్థుని మూడవ ధర్మసంపద-త్యాగం :**

శ్రమించి, ఎవరినీ మోసగించక ధనార్జనగావించడం గృహస్థునికి అనివార్యం. అవసరం. కానీ ఈ ధనార్జనమెప్పుడయితే కూడబెట్టడానికి, సంగ్రహించడానికి, పరిగ్రహించడానికి మాత్రమే అయినట్లయితే దానిలోని ప్రతి ద్వంద్వాల పోరాటాలతో అలసిసొలసి గృహస్థ జీవనాన్ని దుఃఖమయం చేసుకుంటాడు. అలా కాకుండా ధనార్జనతో పాటు వివేకవంతంగా వాని సదుపయోగం జరుగుతూ ఉంటే సద్గృహస్థుడు తన స్వార్జితమైన, కూడబెట్టిన ధనాన్ని , సమయానుకూలంగా అవసరమైనపుడు త్యాగం చేయగలగడం నేర్చుకోవాలి. ఈవిధంగా దానమనే పుణ్య సంపదను సమకూర్చుకోవాలి. దానం ఎప్పుడయితే శుద్ధమైనదవుతుందో, అప్పుడే అది పుణ్యకారకమౌతుంది. చిత్తాన్ని పునీతం చేయునదవుతుంది. లేకపోతే ఆ దానం దానమే కాదు. నిజానికది పుణ్యమే కాదు. ఉదాహరణకు ఎవరైనా మనల్ని ప్రశంశలతో ములగచెట్టెక్కిస్తుంటే పులకితులమై వానికేదైనా ఇచ్చేస్తాము. అది తప్పకుండా ధనాన్ని త్యాగం చేయ్యడమే కానీ ధర్మసంపద మాత్రం కానేరదు. మన సరదా యొక్క మూల్యం చెల్లించి ప్రశంశలను కొనుక్కున్నాం. ఇలాగే ఎవరైనా మనల్ని అపఖ్యాతి పాలవుతామనీ, నిందించబడతామని బెదిరిస్తూ "నీ వెలాంటి ధనవంతునివయ్యా, నా ఈ చిన్నకోరిక తీర్చ లేవు? నీవు ఎలాంటి విపశ్యన సాధకునివి! నా దుఃఖాన్ని దూరం చెయ్యలేవు?" అని అంటాడనుకోండి. అపుడు మనం వాని బెదిరింపులకు భయపడి నా పిసినారితనాన్ని, ధనహీనతను ఇంటింటా చాటుతాడనీ, మన ప్రతిష్ఠకు భంగం కలుగుతుందనీ భయపడి ఆ యాచకునికి డబ్బిస్తుంటాం. ఈ దానం పుణ్యసంపద కాదు. అది ఆ నిందితుని నోరు మూయడానికి చెల్లించిన ఖరీదు మాత్రమే అవుతుంది. ద్వేషము గల మనస్సుతో త్యాగం చేసిన ధనం త్యాగసంపద కాదు. దానసంపదా కానేరదు. చిత్తమందు అపరిగ్రహభావన ఉండి, యాచకుడు పూజనీయుడై ఉన్నపుడు అతని పట్ల శ్రద్ధతోను, దీనుడై ఉన్నప్పుడు అతనిపై మైత్రి కరుణ కలిగినపుడు, పరిశుద్ధ చిత్తంతో ఉదార భావనచే ముక్తహస్తుడై చేసిన దానమే దానసంపద అనబడుతుంది.

శ్రద్ధ, శీలం మరియు త్యాగం యొక్క ధర్మసంపద కూడ గట్టిన గృహస్థుడు **నాల్గవ ధర్మ-సంపద సాధించపూనుకుంటాడు. అదియే ప్రజ్ఞా-సంపద.** కేవలం శృతమయ, చింతనామయ ప్రజ్ఞయేగాక భావనామయ ప్రజ్ఞయొక్క అభ్యాసం చేయాలి. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ భగవానుడు కొద్దిమాటల్లో ఇలా తెలిపాడు.

***కులపుత్తో పఞ్ఞవాహోతి, ఉదయత్థగామినీయా***
***పఞ్ఞాయ సమన్నాగతో, అరియాయ, నిబ్బేధికాయ***
***సమ్మా దుఃఖఖయగామినీయా. అయం వుచ్చతి పఞ్ఞాసమ్పదా***

*అఙ్గుత్తరనికాయ 3.8.54 దీఘజాణుసుత్త*

గృహస్థకులపుత్రుడు ప్రజ్ఞావంతుడౌతాడు. అది పుట్టుట - గిట్టుట యొక్క అనుభూతి కలుగునటువంటి ప్రజ్ఞ. ఆర్యునిగా మార్చే ప్రజ్ఞ, అన్ని శారీరక మానసిక ఘనత్వాలగు ఎండమావులను చీల్చుకుంటూ పోయి దాని దృఢత్వాన్ని తీసివేయగల, ఛేదించ గల ప్రజ్ఞ. సర్వ దుఃఖ నివారిణియగు నిర్వాణ సాక్షాత్కారం చేయించగల ప్రజ్ఞ అతనికి లభిస్తాయి. ఇదే విపశ్యన సాధనయొక్క ప్రజ్ఞ. ఇది గృహస్థుని నాల్గవ ధర్మ-సంపద.

శ్రద్ధ, శీలం, త్యాగం మరియు ప్రజ్ఞలనే నాలుగు ధర్మ సంపదలు నిశ్చయంగా సద్గృహస్థుని పారలౌకిక హిత- సుఖ సాధనలుగా మారతాయి. దానికి తోడు లౌకిక హిత - సుఖములకుగూడా సహాయ పడతాయి.

భగవానుడు గృహస్థునికై లోకీయ సద్గుణాల సంపదలైన పరిశ్రమ పురుషార్థ సంపద, సంరక్షణ-సంపద, సమజీవన-సంపద, కల్యాణ మిత్ర-సంపదలను, ఆ పైన శ్రద్ధ, శీలం, త్యాగం మరియు ప్రజ్ఞలనబడే నాలుగు ధర్మ-సంపదలను వివరించారు. వీటిని ఏ గృహస్థుడయినా గ్రహించి, ధారణ చేసి, అభివృద్ధి పరచగలవిగానున్నవి. ఈ సంపదల వల్ల సంపన్నుడై తన ఇహపరలోకాలను సంస్కరించు కోగలుగుతాడు.

గృహస్థ సాధకులారా ! రండి! ఈ అష్ట సంపదలను ప్రయత్నిముతో సాధించండి. మీ వాస్తవిక హిత సుఖాలను పొందండి. మీకు మేలు కలుగుగాక! కల్యాణకరమగుగాక! మీరు స్వస్తి-ముక్తిని సాధించగలుగుదురు గాక!

**సద్గృహస్థుని నాలుగు లౌకిక సంపదలు :**

భగవానుని అనుయాయులకు నాలుగు పరిషత్తులుండేవి. అవి ***"చతస్సన్నం పరిసానం"*** అంటారు. అవి భిక్షుసంఘం, భిక్షుణిసంఘం, గృహీ-ఉపాసక సంఘం మరియు ఉపాసికాసంఘం (అఙ్గుత్తరనికాయ 3.8.8, ఉత్తరవిపత్తిసుఖ). భగవానుడు అప్పుడప్పుడు ఈ నాల్గింటికీ ధర్మ-మార్గాలనుపదేశించారు. వారికి ధర్మసాధన యొక్క అభ్యాసం చేయించు చుండిరి. మార్గం అందరికీ ఒకటే, ఆర్య అష్టాంగిక మార్గమే ! ఎనిమిదిఅంగాలు గల ఈ మార్గాన నడిచి నాల్గు పరిషత్తుల్లోని ప్రతి వ్యక్తీ , శీల, సమాధి మరియు ప్రజ్ఞలలో ప్రతిష్ఠించబడి ఆర్యులయ్యే వారు. సాధన గూడా అందరికీ ఒకటే. ***"చత్తారో సతిపట్ఠానా"***- కాయానుపశ్యన, వేదనానుపశ్యన, చిత్తానుపశ్యన మరియు ధమ్మానుపశ్యన. వీటిని వాళ్ళు దుఃఖ విముక్తికి మరియు నిర్వాణ ప్రాప్తి పొందుటకు ***"ఏకాయనో మగ్గో"*** - ఏకైక మార్గమని అన్నారు. ఏ వ్యక్తి అయినా ఈ నాల్గింటిలో ఏ పరిషత్తు వాడయినా మార్గదర్శకపు మూలాధారం మాత్రం, ***"అరియో అట్ఠఙ్గికో మగ్గో"*** లేక ***"చత్తారో సతిపట్ఠాన"*** మార్గమే ఉండింది **(దీఘనికాయ 2.372-405).** కానీ నలుగురి జీవన జగత్తునందలి పరిస్థితులు వేరు వేరుగా ఉన్న కారణాన అప్పుడప్పుడు ఆయన నాలుగురికీ వేర్వేరు వ్యావహారిక ఉపదేశాలు ఇచ్చారు. ఆచార-సంహితలు గూడా వేర్వేరుగా తయారయ్యాయి.

గృహస్థులకు ఈ ఐదు శీలాలపాలన, అంటే పంచశీల పాలన అనివార్యం. కానీ గృహత్యాగులకు ఇవి 200 కు పైగా ఉన్నాయి. గృహస్థుడు సంపూర్ణంగా అపరిగ్రహునిగా ఉండాల్సిన పనిలేదు. కాని గృహత్యాగునకు ఇవి అత్యంత అనివార్యం. గృహస్థునకు బీదతనం అవమానకరమైంది. అవాంఛనీయమైంది. ఇతరులపై భారం మోపి ఆధారపడడం అత్యంత హీనమైన పని. వానికి స్వావలంబనయే శోభనిస్తుంది. గృహస్థుడు న్యాయ బద్ధంగా కష్టపడి ధనార్జన చేయాలి. తనయొక్క మరియు దేశ సంపదలను వృద్ధి పరచాలి. దేశ సౌభాగ్యాన్ని పెంపొందించాలి. పస్తులుండడం గృహస్థధర్మం గాదు. ఆకలితో ఉన్న ఒక గృహస్థుడిని ధర్మం నేర్పడానికి తెచ్చినపుడు భగవానుడు ముందు అతనికి కడుపునిండా భోజనం పెట్టమనే వాడు. ఆకలితో ఉన్నవానిలోను, ఆకలితో అలమటిస్తున్న సమాజంలోను ధర్మం ప్రతిష్ఠితం కాజాలదు. స్థిరంగా నిలువలేదు. అందుకే ఆయన ఇలా కోరుకునేవాడు.

***దేవో వస్సతు కాలేన, సస్స సమ్పత్తి హేతు చ ।***
***ఫీతో భవతు లోకో చ, రాజా భవతు ధమ్మికో ॥***

సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండాలి. ధర్మం ఆధారంగా లోకం సమృద్ధిగా ఉండాలి. సమాజం ధర్మనిష్ఠితం కావాలి. దీనికై శాసకుడు ధర్మనిష్ఠుడవటం అవసరం. శాసకుని మంచి చెడుల ప్రభావం ప్రజలపై పడకుండా ఉండదు.

## సద్గృహస్థుని నాలుగు లౌకిక సుఖాలు

**సద్గృహస్థుని మొదటి లోకీయ సుఖం :**

సద్గృహస్థుని మొదటి లోకీయ సుఖమేమిటంటే, శ్రమ, సామర్థ్యాలు కలిగి, నీతి-న్యాయ బద్ధంగా, ధర్మ యుక్తంగా, ఎవరినీ మోసం చెయ్యకుండా నిజాయితీగా ధనార్జన చేయడం. **తన శ్రమతో నిజాయితీగా సంపాదించిన ధనం తన లౌకిక సుఖాలకు కారణమవుతుంది. ఇదే గృహస్థుని మొదటి లౌకిక సుఖం.** తాము శ్రమించక, అవినీతితో ఎవరైతే లౌకిక సంపదను సాధిస్తారో, ఆ సంపద తన నిజమైన సుఖానికి కారణం కాజాలదు. ఇటువంటి వ్యక్తి గృహస్థునియొక్క ఈ ప్రథమ సుఖం నుండి వంచితుడవుతాడు.

**సద్గృహస్థుని రెండవ లోకీయ సుఖం :**

తన కష్టంతో నిజాయితీగా సంపాదించిన సంపదను తగు రీతిలో అనుభవించుట మరియు సంవిభాజన చేయుట, అనగా దానం ద్వారా సదుపయోగ పరచుట రెండవ లోకీయ సుఖం. అలాకాకుండా, తను కూడగట్టిన సంపదను లోభంతో, పిసినారితనంతో తనకొరకుగానీ, ఇతరులకొరకు గానీ ఎందుకూ ఉపయోగించనట్లయితే ఆ వ్యక్తి, గృహస్థుని రెండవ సుఖానికి వంచితుడవుతాడు. ఇలాగే ఎవరైతే అజ్ఞానంవల్ల, అమాయకత్వంవల్ల తన కష్టార్జితము వేరెవరి చేతిలోనో పెట్టి అవసరానికి తన కుటుంబ పోషణకుగాని, లోక కల్యాణార్థం ఎవరికైనా దానం చేయ్యాల్సి వచ్చినా వీలు కానపుడు గూడా అతను గృహస్థుని రెండవ లోకీయ సుఖం నుండి దూరమవుతాడు.

**సద్గృహస్థుని మూడవ లోకీయ సుఖం : ఋణ విముక్తి సుఖం :**

గృహస్థుడు అమాయకత్వంతో గానీ, పరిస్థితుల ప్రభావంవల్లగానీ అప్పు తీసుకుని తీర్చలేక పోతే తన జీవితపు మూడవ సుఖాన్ని కోల్పోతాడు. అప్పులు లేని జీవితానికి తనదైన సుఖం ఉంటుంది. ఋణ విముక్తుడై మాత్రమే ఈ సుఖం పొందగలడు.

**సద్గృహస్థుని నాల్గవ లోకీయ సుఖం : శీల సంపద, శీలపాలనం.**

శీలపాలనలో చాలా సుఖముంది. ఎవరైనా అజాగ్రత్తతో, తెలివిలేనితనంతో దురాచారుడవుతాడో, హింస, దొంగతనం, వ్యభిచారం అబద్ధం లేక మధుపానం వంటి వాటివల్ల తన శీలం పోగొట్టుకుంటాడో, అతను శీలపాలనమను అమూల్య సుఖాన్నుండి వంచితుడవుతాడు. ఇటువంటి వ్యక్తి ఎప్పుడైతే ఒక కల్యాణమిత్రుని సాంగత్యంలో ధర్మధారణ విద్యాభ్యాసం చేసి, శీలమందు స్థితుడవుతాడో అప్పుడతడు ఈ నాల్గోసుఖానికి అర్హుడవుతాడు.

గృహస్థుని ఈ నాల్గుసుఖాల ఉపదేశమును భగవానుడు గృహస్థ ఉపాసకుడైన సుదత్త అనాథ పిండకునికి శ్రావస్థి నగరంలో, జేతవనంలో విహరిస్తున్న సమయంలో సెలవిచ్చారు. అనాథ పిండకుడు భగవానుని ఉపాసక శిష్యులలో అగ్రగామి. అతడు ఉచిత సమయాలలో ఈ నాలుగు సుఖాలనూ అనుభవించాడు.

*(మిగతా అనుబంధ సంచికలో)*

**తెలుగు పత్రిక సంవత్సరపుచందా పూర్తి అయిన సాధకులు రూ. 50 ఈ క్రింది చిరునామాకు పంపి పత్రికను పొందగలరు.**

**విపశ్యన తెలుగు మాసపత్రిక,**

**విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రం, నాగార్జున సాగర్ రోడ్, వనస్థలిపురం, హైదరాబాదు - 500 070. ఫోన్ : 24241746 (ఆశ్రమం).**

***(ఆఫీసు పనిచేయు వేళలు : ఉదయం 9 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు)***

BOOK POST

**PRINTED MATTER**

TO

If Underlivered please return to:

**VIPASSANA INTERNATIONAL MEDITATION CENTRE,**

Nagarjuna Sagar Road, Vanasthalipuram,

HYDERABAD - 500 070.

Published for Vipassana International Meditation Centre, Sahebnagar, Nagarjuna Sagar Road, Vanasthalipuram, Hyd. (A.P) -70. Ph : 040-24240290. Published by Smt. Sabrina Katakam. Editor & Printer : Sri O. Premanand. Printed at Sai Likhita Printers, #6-2-959, Dakshin Bharat Hindi Prachar Sabha Complex, Khairatabad, Hyd. Ph : 23325979. RNI No. APTEL 08618/01/2004-TC

1. తన కష్టంతో ధర్మంగా ధనాన్ని కూడగట్టినందున అతడు అనంత ధన సంపదకు స్వామిగా, సుఖాన్ని అనుభవించాడు.
2. తన కష్టార్జితంతో పరివారాన్ని పోషిస్తూ దాన ధర్మాలు నెరపుతూ రెండవ సుఖాన్ని గూడా అనుభవించాడు. ఇతడు జీవితంలో ఒకప్పుడు కొంతకాలం చాలా నష్టాలపాలయి, ధనము ఇతరుల చేతుల్లో ఇరుక్కొని, డబ్బుకోసం గిజ గిజ లాడుతూ ఈ రెండోసుఖం పొందలేక పోయాడు. కానీ ధర్మం ప్రభావం వల్ల ఆ దురవస్థనుండి శీఘ్రంగా బయటపడి, శేష జీవితంలో ధనాన్ని ఉపయుక్తంగానూ, దాన ధర్మాలలోనూ వినియోగించి గృహస్థ జీవన రెండవ సుఖాన్ని అనుభవించాడు.
3. ధనహీనుడై గూడా ఎవరికీ ఋణగ్రస్థుడు కాలేదు. కొద్దిగా ఎక్కువో తక్కువో ఋణవిముక్త సుఖం సదా అనుభవిస్తూనే వచ్చాడు.
4. భగవానుడు బోధించిన ధర్మసాధన సంపర్కంలోకిరాకపూర్వం అతడు తన శీల-సదాచారాలకు భంగం కల్గించిన మాట నిజమే. కానీ విపశ్యన ధర్మమార్గం అవలంబించినంతనే తను శీలంలో స్థితుడయ్యాడు. మనసా, వాచా కర్మణః ఎప్పుడూ దుష్కర్మలు చేయలేదు. ఇలాంటి దోషరహిత జీవనం జీవిస్తూ తన గృహస్థ జీవనాన్ని సఫలం చేసుకున్నాడు. ప్రమాదవశాత్తు ఇంతకుముందు ఎపుడైనా ఏదైనా తప్పు చేసి ఉన్నాగూడా, ఇప్పుడు ధర్మసాధన ద్వారా దానిని నిరాకరించి ముక్తుడైనాడు. (అఙ్గుత్తరనికాయ 1.4.62, ఆనణ్య సుత్తము) . ఎలాగంటే

***యో చ పుబ్బే పమజ్జిత్వా, పచ్ఛా సో నప్పమజ్జతి ।***
***సోమం లోకం పభాసేతి, అబ్భా ముత్తోవ చన్దిమా ॥***

ధమ్మపద 172, లోకవగ్గ

ఎవరైతే ప్రమాదవశాత్తు తప్పుచేసి, తరువాత అలాంటి పని తలపెట్టరో వారు ఆ దుష్కర్మల నుండి బయటపడతారు. వారు మేఘాలులేని ఆకాశంలో చంద్రునిలా ప్రకాశిస్తారు. ఈ చతుస్సుఖ సంపన్నుడైన గృహస్థుడు చిత్తాన్ని ఏకాగ్రపరుచుకుంటూ విపశ్యనను అభ్యాసం చేస్తాడు. అంతర్ముఖుడవడం నేర్చుకుంటాడు. అంతర్ముఖుడై లోలోపల ఉత్పన్నమయ్యే సుఖ దుఃఖ సంవేదనలను, నిర్లిప్తుడై, ఉన్నదాన్ని ఉన్నట్లుగా ఒక సాక్షిలా గమనించడం నేర్చుకుంటాడు. అతను నిర్లిప్తుడై, సంపదలున్నప్పుడు వాటి వినియోగ సదుపయోగములు మరియు ఋణవిముక్త సుఖ సంవేదనలకంటే, ఈ విపశ్యనాభ్యాసము ద్వారా లభించిన నిర్దోషజీవితపు సుఖసంవేదనలు ఎన్నో రెట్లు మేలని తెలుసుకుంటాడు.

అందువల్ల గృహస్థసాధకులారా ! మన ధర్మపూర్వక స్వార్జిత సంపదనూ, దాని సదుపయోగం, మరియు ఋణ విముక్తి సుఖాన్ని పొందండి. ఇంత కంటే అధికంగా, శీలసంపద సంపన్నులైన వారికి లభించే సుఖమును మేఘ రహితమైన ఆకాశంలో చంద్రునిలా ప్రకాశవంతమైనటువంటి ఈ అసలుసిసలైన మంగళలాభాన్ని పొందండి.

**సద్గృహస్థుని నాలుగు కోరికలు :**

స్వాభావికంగా సామాన్య సద్గృహస్థులకు నాలుగు కోరికలుంటాయి.

**1. ఆపదలు రాకుండా ఉండాలి :** ఆపదలు, బీదతనం, ఆకలి, చావు, దరిద్రం గృహస్థునికీ, గృహస్థ సమాజానికీ శాపాలలాంటివి. ఆకలిలో ధర్మాచరణ కాదు గదా, కనీసం దానిని గురించి ఆలోచించడమే కష్టమవుతుంది. అందువల్ల గృహస్థునకు సమృద్ధి, సంపన్నత స్వాభావికమైన కోరిక. వివేకంగల గృహస్థుడు ధర్మబద్ధంగా స్వయంకృషితో ధనార్జన చేయవలెనని తెలుసుకొంటాడు. కష్టపడకుండావచ్చే డబ్బు ఎందుకూ పనికిరాదు. సంతోషాన్నివ్వదు. అది ఖర్చయి పోతుంది. అధర్మపూర్వకమైన ధనం వచ్చినాగూడా, అది సుఖశాంతులనివ్వలేదు. పరధనాన్ని తొక్కిపట్టి దొంగిలించి, దోచుకుని, లాక్కుని, మాయ జేసి స్వంతం చేసుకొంటే, అశాంతే ఉత్పన్నమౌతుంది. ఇలాంటి సంపద సద్వినియోగ పడదు. దుర్వినియోగమవుతుంది. అందువల్ల వివేకవంతుడైన సద్గృహస్థుడు అభిలషించేది ఏమంటే శ్రమించి, ధర్మయుక్తంగా, న్యాయ సమ్మతమైన ధన సంపదలను ఆర్జించాలనీ, ధర్మవంతమైన సంపన్నుడుకావాలని. ఇది అతని మొదటి కోరిక. దీని ప్రాప్తి ఏ సద్గృహస్థునికైనా ప్రియమైనది, మనోహరమైనది, సుఖకరమైనది. కానీ దుర్లభమైనది.

2. స్వయం కృషితో ధర్మబద్ధంగా సంపద నార్జించిన సద్గృహస్థునకు సహజంగా ఉండే **రెండవ కోరిక ఏమంటే, సమాజంలోను, గురుజనులలోను ప్రఖ్యాతి పొందాలన్నది.** ఆకలితో ఉన్నవాడు నీతి-న్యాయాలకు, ధర్మానికి తిలోదకాలిచ్చి దుష్కర్మలకు పాటుపడటం జరుగుతుంది. ఎప్పుడయితే ఆకలి సమస్య ఉండదో, అప్పుడు సద్గృహస్థుని కోరిక తన శరీరంతో గానీ, మాటతో గానీ తనకు చెడ్డ పేరువచ్చేలా ఏమీ జరగకూడదని కోరుకుంటాడు. ఏ చెడు తలపెట్టకుండానే నింద భరించాల్సివచ్చినపుడు వివేకంగల సద్గృహస్థుడు చలించడు. కానీ దుష్కర్మ తలపెట్టినట్లయితే లజ్జితుడవుతాడు. ఉత్తేజితుడవుతాడు. అనగా వివేకవంతుడైన సద్గృహస్థుడు ధర్మపూర్వకంగా కీర్తినార్జించి జీవించాలని స్వాభావికంగా కోరుకుంటాడు. ఇది అతని రెండవ కోరిక. దీని ప్రాప్తి సద్గృహస్థునకు ప్రియం, సుఖదం, మనోహరం. కానీ దుర్లభం.

3. ధర్మబద్ధంగా శ్రమించి సంపదనార్జించి, మరియు శుభకర్మల ద్వారా కీర్తినార్జించిన సద్గృహస్థుని **మూడవకోరిక ఏమంటే తాను చిరకాలం ఆరోగ్యవంతంగా ఉండాలన్నది.** మానవ జీవితం అమూల్యమైనదని అతనికి బాగా తెలుసు. ఈ జీవనమందు మాత్రమే అంతర్ముఖుడై సత్యదర్శనం చేసుకుంటూ, స్వయదర్శనం చేసుకుంటూ, పరమసత్యాన్ని సాక్షాత్కారం చేసుకొని జీవన్ముక్తుడవవచ్చునని అతనికి తెలుసు. అందువల్లే అతడు ఆరోగ్యకరమైన దీర్ఘాయువు పొందాలని కోరుకుంటాడు. ఇది మూడవ కోరిక. దీని ప్రాప్తి ఏ సద్గృహస్థునికైనా ప్రియము, సుఖదం మరియు మనోహరమైనది. కాని దుర్లభమైనది.

4. ధర్మబద్ధంగా శ్రమించి సంపదనార్జించి, స్వజనంలో గురుజనంలో ధర్మ పూర్వకంగా కీర్తి నార్జించి చిరకాలంనుండి ఆరోగ్యవంతమైన జీవనం జీవిస్తూ ఉన్న సద్గృహస్థుని **నాల్గవ కోరిక ఏమంటే శరీరం వదిలి వెళ్ళేటపుడు తనకు దుర్గతి కాకుండా, సద్గతి లభించాలన్నది.** తాను స్వర్గ ప్రాప్తి పొందాలన్నది. మరణానంతరం తనకు అపాయగతి, అధోగతి ప్రాప్తించినట్లైతే వాటినుండి బయటపడడం అత్యంత కఠినమని అతనికి బాగా తెలుసు. అధోలోకాలలో ధర్మధారణ చేసే ప్రశ్నే తలెత్తదు. ఊర్ధ్వలోకాలకు పోతే ధర్మం ఇక్కడ నేర్చుకున్నాడు కాబట్టి అక్కడ అభ్యాసం కొనసాగించగలడు. ధర్మపథంలో అగ్రేసరుడవుతూపోతాడు. పరమ విముక్త్యావస్థకు దగ్గరవుతూపోతాడు. అనగా సద్గృహస్థుడు మరణానంతరం స్వర్గప్రాప్తిని కోరుకొంటాడు. ఇది నాల్గవ కోరిక. దీని ప్రాప్తి ఏ సద్గృహస్థునికైనా ప్రియమైనది, సుఖకరమైనది, మనోహరమైనది కానీ దుర్లభమైనది.

అఙ్గుత్తరనికాయ 1.4.61 పత్తాకమ్మ సుత్తము.

## సద్గృహస్థుని నాలుగు సంపత్తులు

భగవానుడు అతని అగ్రఉపాసకుడైన గృహపతి అనాథపిండకునికి ఉపదేశమిస్తూ ఈ నాలుగు ప్రియ, సుఖకర, మనోహర కోరికల ప్రాప్తికై, నాలుగు ధర్మ సాధనలను తెలిపాడు. వాటివల్ల దుర్లభమైనవి గూడా సులభమౌతాయి. ఆ నాలుగు సాధనలు ఏవనగా, శ్రద్ధాసంపత్తి, శీలసంపత్తి, త్యాగసంపత్తి మరియు ప్రజ్ఞాసంపత్తి.

**శ్రద్ధా సంపత్తి అనగా నేమి ?**

ఎవరైతే అరహంతుడో, సమ్యక్ సంబుద్ధుడో, విద్య మరియు ఆచరణ సంపన్నుడో, సుగతుడో, లోకానికి జ్ఞాతయో, అసమానుడో, తప్పుద్రోవ పట్టినవానిని సన్మార్గంలో నడిపించ సమర్థుడైనవాడో, దేవ మనుష్యులను శాసించగల ఆచార్యుడో, బుద్ధుడో, భగవానుడో, అతని ఎడ శ్రద్ధ జనించిన వానికి ఆయన గుణాల పట్ల శ్రద్ధ పుడుతుంది.

అలాగే సాంప్రదాయరహితమైన శుద్ధధర్మంపై శ్రద్ధ జాగృతమౌతుంది. ధర్మంస్పష్టమైనది; వివరించుటకు వీలైనది; దర్శించవీలైనది; వెంటనే అనుభవానికొచ్చేది. ఎవరైనా వచ్చి అనుభవంలోకి తెచ్చుకుని చూడగలిగేది. ఉన్నతి వైపుతీసుకు వెళ్ళేది ఇంకా ఎవరైనా ధారణచేయ యోగ్యమైనది.

అలాగే సత్పురుషులపట్ల మనకు శ్రద్ధ జాగృతమవుతుంది. సత్పురుషులు సుమార్గగాములు, ఋజుమార్గగాములు, జ్ఞానమార్గగాములు, సరియైన మార్గగాములు; వారు శీల, సమాధి మరియు ప్రజ్ఞలయందు ప్రతిష్ఠితులై ఆనార్యులనుండి అర్యులుగా మారినవారు, నిర్వాణమును దర్శించినవారు. అనగా సంత్‌లు. నిర్మల మనస్సుగలవారు. అందువలన వారు పూజ్యులు, వరేణ్యులు, ఆతిథ్యానికి అర్హులు, దక్షిణ ఇచ్చుకోదగినవారు; లోకంలో అసమానపుణ్యపురుషులు; వారి సమూహ పవిత్రత పైన అతనిలో శ్రద్ధ జాగృతమౌతుంది.

సద్గృహస్థుడు ఎప్పుడయితే శ్రద్ధా-సంపత్తితో సంపన్నుడవుతాడో, అప్పుడు అతని మనసులోని కఠినత్వం దూరమౌతుంది; మృదుత్వం జనిస్తుంది. దుర్మార్గం, కార్పణ్యం దూరమై అతనిలో మధురభావనలు చోటు చేసుకొంటాయి. కుటిలత్వం పోయి ముక్కుకు సూటిగాపోవు సరళ స్వభావం (straight farwardness) అలవడుతుంది. ఈలాంటి వ్యక్తి ఎవరినీ మోసంచేసి సంపద కూడగట్టడు. ధర్మబద్ధంగా మాత్రమే ధనార్జన చేస్తాడు. సంపదను సమకూర్చడంలో సఫలుడవుతాడు.

**శీలసంపత్తి అనగా నేమి ?**

శీలసంపత్తిగల సద్గృహస్థుడు ఏ ప్రాణినీ హత్య చేయడు, దొంగతనం చేయడు, వ్యభిచారం చేయడు, అబద్ధమాడడు, మాదకద్రవ్యాల సేవన చేయడు, నిందించబడేలా ఎటువంటి పనినీ శరీరంతోగానీ, మాటతో గానీ చేయడు. ఇలా శీలసంపన్నుడైన వ్యక్తి అపఖ్యాతి పాలుగాడు. యశస్సుడవుతాడు.

**త్యాగసంపత్తి అనగా నేమి ?**

సద్గృహస్థుడు కూడబెట్టడానికీ, ప్రోగు చెయ్యడానికీ, దాచుకోడానికీ మాత్రమే ధనార్జన చెయ్యడు. ఇతడు మాత్సర్యరహిత చిత్తంతో జీవిస్తుంటాడు. సంపాదించినది సమభాగాలుగా చేసి దానమిస్తాడు. ధనాన్ని పంచుతాడు. ప్రసన్న చిత్తంతో, విశాల హృదయంతో, దోసిలినిండుగా దానం చేస్తాడు. ఇదే సద్గృహస్థుని దాన-సంపద. దీని యందు సంపన్నుడైనవాడు ఎవరైనా సత్పురుషునికి భోజన, వస్త్ర, ఔషధ ఆవాసాలు దానం చేసి ఆయు బలాన్నిస్తాడు. దాని ఫలితంగా తనకూ ఆయు బలం ప్రాప్తిస్తుంది. అతడు ఆరోగ్యవంతుడౌతాడు, చిరంజీవి అవుతాడు.

**ప్రజ్ఞాసంపత్తి అనగా నేమి ?**

సద్గృహస్థుడు శీల-సదాచార జీవనం జీవిస్తూ, చిత్తాన్ని ఏకాగ్రపరచగల సాధనచేసి శరీరంలో కాయానుపశ్యన, వేదనలో వేదనానుపశ్యన, చిత్తంలో చిత్తానుపశ్యన ఇంకా ధర్మంలో ధర్మానుపశ్యన చేస్తాడు. ఇలా అంతర్ముఖుడై విపశ్యనాభ్యాసం చేస్తూ అప్పుడప్పుడు ఐదు ఆవరణలు (నీవరణలు) ఎలా మనస్సును పట్టి పీడిస్తుంటాయో, ఐదుగురు శతృవులు ఒకేసారి దాడి చేసినట్లు బాధిస్తుంటాయో తెలుసుకొంటాడు.

అప్పుడప్పుడు తన మనస్సు భయంకరమైన లోభకాంక్షతో నిండిపోయి చెయ్యకూడని పనేదో చేసి కూర్చుంటాడు. చెయ్యాల్సిన పని చెయ్యలేడు. చెయ్యాల్సింది చెయ్యక, చేయగూడనిపని చెయ్యడం వల్ల తన సుఖానికీ, ఐశ్వర్యానికీ, భంగం కలుగజేసుకొంటాడు. అతని చిత్తం ద్వేష-దౌర్మనస్యములతో నిండి పోతుంది. సోమరిగాను - మందమతిగాను తయారవుతుంది. అలజడి-ఆత్మ గ్లానులతో నిండిపోతుంది. (తనను తాను నిందించుకుంటుంది). శంక-సందేహాలతో నిండిపోతుంది. విపశ్యిఅయిన గృహస్థుడు ఏ యే సమయాలలో ఈ ఐదు ఆవరణ-నివారణలను తన శత్రువులుగా గుర్తిస్తాడో, అప్పుడు తన మనస్సు మాలిన్యముతో, క్లేశాలతో నిండి పోయిందని గ్రహించి ప్రయత్న పూర్వకంగా వాటిని దూరం చేస్తాడు. ఆ నీవరణలను ఛేదించి స్థూలమైన సత్యాలను దర్శిస్తూ వాటిని విభజించి, త్రుంచి, విశ్లేషణ జరుపుతాడు. సూక్ష్మసత్యాలను సాక్షాత్కారం చేసుకుని పరమసత్యమైన నిర్వాణాన్ని దర్శిస్తాడు. అనార్యునినుండి ఆర్యునిగా మారతాడు. ఇలాంటి సద్గృహస్థుడు మహాప్రజ్ఞుడు అనబడతాడు. పృథుప్రజ్ఞుడనబడతాడు. ప్రజ్ఞా సంపదలో సంపన్నుడౌతాడు.

ప్రజ్ఞా బలంతో పరమ సత్యం వైపుకు ప్రయాణిస్తూ అపాయగతివైపు, అధోగతి వైపు లాగుకెళ్ళే అన్ని కర్మ-సంస్కారాలనూ నశింపజేస్తాడు. అలా నిర్వాణ సాక్షాత్కారం పొందిన గృహస్థుడు స్రోతాపన్న అవుతాడు. ముక్తి మార్గంలో పడి అధోగతి నుండి శాశ్వతంగా విముక్తుడవుతాడు. అతని మిగిలిన ఆ కొద్ది జన్మలు ఊర్ధ్వలోకాలలో గడుపుతాడు. ఈవిధంగా ప్రజ్ఞలో స్థితుడై గృహస్థుడు తన సద్గతిని గురించి నిశ్చింతగానూ, ఉత్సాహంగానూ ఉంటాడు.

అఙ్గుత్తరనికాయ 1.4.61, పత్తకమ్మసుత్తము.

అతడు ఈవిధంగా శ్రద్ధ, శీలం, దానం ఇంకా ప్రజ్ఞ ద్వారా తన నాలుగు లోకీయ కోరికలను సహజంగానే పూర్తి చేసుకొంటాడు. దుర్లభమైనవాటిని సులభం చేసుకొంటాడు.

## సద్గృహస్థుని నాలుగు కర్తవ్యాలు

ఈవిధంగా ఆర్య సద్గృహస్థుడు ఉత్సాహంతో, సత్ప్రయత్నంతో, భుజబలంతో చెమటోడ్చి ధర్మ బద్ధంగా సంపాదించిన దానిని నాలుగు విధాలుగా ఖర్చుపెడతాడు. నాలుగు కర్తవ్యాలను పూర్తి చేస్తాడు.

**(క)** ఆర్యశ్రావకుడు సంపదతో తనను పోషించుకొంటాడు. తనను ఆరోగ్యంగా , బలంగా ఉంచుకొంటాడు. సంపూర్ణంగా సుఖంగా ఉంటాడు. ధర్మబద్ధంగా సుఖంగా ఉంచుకొంటాడు. తన తల్లిదండ్రులను, భార్యా-బిడ్డలను, స్వజన-పరజనులను పోషిస్తాడు. దాస-దాసీ జనులను, తోటిసంబంధీకులను, మిత్ర-బంధువులను పోషిస్తాడు. అందరూ బలంగా ఆరోగ్యంగా ఉండేట్లు చూస్తాడు. వారిని సరైన రీతిలో సంతోషంగా ఉంచుతాడు. ధర్మబద్ధంగా సుఖింపజేస్తాడు. తనకు ప్రాప్తించిన సమృద్ధమైన వనరులను సరైన రీతిలో అనుభవించే క్షేత్రంలో ప్రథమ కర్తవ్యమేమిటో దానిని పూర్తి చేస్తాడు.

**(ఖ)** ఆర్యశ్రావకుడు శ్రమించి మరియు ధర్మబద్ధంగా సంపాదించిన సంపదను జాగ్రత్తగా సంరక్షిస్తాడు. దీనిని అగ్నినుండి, వరదల నుండి, దొంగల నుండి, శాసకులనుండి, అప్రియులయిన అనుచితులయిన ఉత్తరాధికారులనుండి, ఇంకా ఇటువంటి అనేక ఆపదలనుండి కాపాడుకుంటాడు. ఆ సంపద ద్వారా తన్నుతాను అనేక విపత్తుల నుండి కాపాడుకుంటాడు. ఆత్మ సంరక్షణ చేసుకుంటాడు. ఆత్మ కల్యాణము సాధిస్తాడు. ప్రాప్తించిన సంపదలను చక్కగా అనుభవించడంలో రెండవ కర్తవ్యమైన దీనిని పూర్తి చేస్తాడు.

**(గ)** ఆర్యశ్రావకుడు శ్రమించి మరియు ధర్మబద్ధంగా సంపాదించిన ధనంతో పంచబలి - కర్మ జరుపుతాడు. ఇక్కడ బలి అంటే హత్య అనికాదు. ఐదు ఉచిత రీతులలో దానమివ్వడమని అర్థము.

1. **జాతిబలి కర్మ** : కుటుంబ సభ్యులను సంతృప్తి పరచడానికి తన సామర్థ్యాన్ని బట్టి ధనాన్ని వినియోగిస్తాడు.
2. **అతిథి బలి కర్మ** : ఇంటికి వచ్చిన అతిథిని సంతృప్తి పరచడానికి తన సామర్థ్యాన్ని బట్టి సంపదను వినియోగిస్తాడు.
3. **పూర్వ ప్రేతబలి కర్మ** : పూర్వజుల పుణ్యార్థం తన సామర్థ్యాన్నిబట్టి దానమిస్తాడు.
4. **రాజబలి కర్మ** : శాసకుని సంతృప్తి పరుచుటకై తన సామర్థ్యాన్నిబట్టి సమర్పిస్తాడు.
5. **దేవతా బలి కర్మ** : కులదేవతయొక్క సన్మానమునకు తన సామర్థ్యాన్ని బట్టి దానమిస్తాడు.

ప్రాప్తించిన సంపదలను చక్కగా అనుభవించడంలో ఇది అతని మూడవ కర్తవ్యము. దానిని పూర్తి చేస్తాడు.

**(ఘ)** ఆర్య శ్రావకుడు శ్రమించి ధర్మబద్ధంగా సంపాదించిన ధనాన్ని మధు-మానిని విరక్తులైన శ్రమ శీలులైన, సదాచారపరాయణులైన శ్రమణులకు, బ్రాహ్మణులకు దానమిస్తాడు. ఎవరైతే తన్నుతాను నిగ్రహించుకుంటూ, ముక్తిసాధన చేస్తూ సర్వదా విముక్తులవుతూ ఉంటారో, ఆ సత్పురుషులకు ఇచ్చిన దానం అతనికి కల్యాణ కారకమౌతుంది. ప్రాప్తించిన సంపదను చక్కగా అనుభవించడంలో ఇది అతని నాల్గవ కర్తవ్యము. దానిని అతను పూర్తి చేస్తాడు.

- అఙ్గుత్తరనికాయ 1.4.61, పత్తకమ్మసుత్తము.

ఏ సద్గృహస్థుడైతే శ్రమించి ధర్మబద్ధంగా సంపాదించిన తన సంపదను పై నాలుగు విధాలుగా చక్కగా అనుభవిస్తాడో అతడు తన సంపదను సద్వినియోగ పరిచాడని అనవచ్చు. తన సంపత్తి-సమృద్ధులను కాలానుగుణంగా, సముచితంగా ఉపయోగించి లాభం పొందాడని చెప్పవచ్చు. అతడు తన సంపత్తిని పుణ్యకార్యాలకు ఉపయోగించాడు. పాత్రులైనవారికి ఉచితరీతిలో ఉపయోగించాడు. కానీ ఈ నాలుగు విధాలుగా కాక, ఇంకా ఏ విధంగానైనా డబ్బు ఖర్చు చేస్తే, అతడు తన ధనాన్ని దుర్వినియోగపరిచాడని అనాల్సివస్తుంది. అనుచిత విధికై అనుచిత రీతిని వ్యర్థం చేశాడని అనాల్సి వస్తుంది.

గృహ సాధకులారా! శ్రమించి ధర్మబద్ధంగా సంపాదించిన సంపదను ధర్మపూర్వకంగా, సముచితంగా సదుపయోగపరచండి. అనుచితంగా దురుపయోగం చేయవలదు. దీనివల్ల సద్గృహస్థునియొక్క ఇహలోకం మరియు పరలోకం సంస్కరింపబడతాయి. సుఖమయమౌతాయి. మంగళమయమౌతాయి. ఈ విధంగా మీ నిజసుఖాన్ని సాధించండి. నిజమైన మేలును సాధించండి.

*(తరువాయి ఏప్రిల్ సంచికలో)*